# * కానిఫలితం *

★

రచన :
రా. భరద్వాజ.

అరవై ఏళ్ల దీక్షితులకు పదహారేళ్ల పెళ్లాం శకుంతల. శకుంతలకు ప్రతి రోజూ పతివ్రతత్వాన్నిగురించి చెప్పడం దీక్షితులకు అలవాటు. తనలోని బోధనా సంపత్తి తగ్గకుండా వుండేదాని కోసం ప్రతిరోజూ పురాణ శ్రవణానికి వెడుతుంటాడు దీక్షితులు. పురాణంనుండి రాగానే భార్యను పిలుస్తాడు.

"ఒసేవ్"

"........."

"నిన్నే నే"

"........."

"ఇదిగో"

"ఏమిటండీ?" అంటుంది శకుంతల.

"విన్నావా?" అంటాడు దీక్షితులు.

"ఏమిటీ?"దీర్ఘంతీస్తుంది శకుంతల.

"పురాణం సంగతులు" అంటాడు.

"చెప్పండి" చదికిలబడుతుంది.

"ఒక పనివల్ల మనం సంపూర్ణమైన ఫలితాన్ని పొందాలంటే; ఆపనిని మనం మనఃస్ఫూర్తిగా చేయాలి. అట్లాగయిన నాడే ఆపనియొక్క పూర్తి ఫలితాన్ని పొందగలుగుతాం. కానినాడు మనం చేసినపని నిష్ఫల మవుతుందన్నమాట-తెలిసిందా?" అంటాడు దీక్షితులు.

"తెలిసింది" అంటుంది శకుంతల. కొన్నాళ్లతరవాత.

"ఇదిగో" అంటుంది శకుంతల.

దీక్షితులు పలకడు

"మిమ్మల్నే!"

"..........."

"ఏమండోయ్"

"..........."

"ఓ స్వామీ"

"..........."

"మిమ్మల్నేనండీ"

"నన్నా? ఆఁ ఏమిటి?" అంటాడు దీక్షితులు

"ఇందాక—"

"ఆఁ ఇందాక?"

---

## ప్రకటన

చిత్రగుప్త చందాదారులు ఆఫీసుకు ఉత్తరాలు వ్రాయునపుడు తమ చందా నంబరు తప్పక తెలుపవలయును. ఆలాగుచేసిన ప్రత్యుత్తరము త్వరలో బడయ గలరు. తమ చందా నంబరు తెలుపనపుడు ఆఫీసు ఉద్యోగులకు వృథా శ్రమయు, కాలయాపన జరుగుచుండును.

మేనేజరు,
చిత్రగుప్త ఆఫీసు.

---

"గోవిందు మనింటి కొచ్చాడు"

"అందులో తప్పేముంది?"

"మొదలంటా వినండీ?"

"సరే చెప్పు"

"గోవిందు మనింటికొచ్చాడు."

"వకసారి వొచ్చాడని చెప్పావుగా తరవాత గానియ్."

"వచ్చి; 'మీఆయన ఇంట్లోవున్నాడా' అన్నాడు."

"నీవేమన్నావూ ?"

"లేరన్నాను;"

"బాగా వుంది."

"ఎక్కడికెళ్ళా డన్నాడు."

"ఏం చెప్పావు ?"

"పురాణందగ్గరికి పోయారన్నాను."

"ఇదీ బాగానేవుంది."

"తర్వాత ఏంజరిగిందనుకొన్నారూ"

"ఏమన్నా జరిగిందా ఏమిటి ?"

"అతను నాదగ్గిరి కొచ్చాడు."

"ఆఁ !"

"నన్ను దగ్గిరిగా లాక్కొని—"

"....................."

"బుగ్గలు కందేలా ముద్దెట్టుకొన్నాడండీ."

"ఓసి లఫంగిముండా ఎంత బరి తెగించావే నీనోరు బడ ! ......ఫోద్రిష్ట ముండా నాకొంపలోంచి ఫో...ఊఁ... పోవేం ? తన్నాలా ఏమిటే ?"

"ఏందుకూ?" అంటుంది శకుంతల.

"నీలాంటి చెడిపెముండ నా ఇంట్లో మసలడానికి వీల్లేదు."

"నేచెడిపెదాన్నెలా అయ్యానండీ?"

"నీవే చెప్పావుగా ! వాడు కావిలించుకొన్నాడనీ, ముద్దెట్టుకున్నాడనీనూ."

"ఓయి మీ అసాధ్యం బంగారంగానూ ! అదా సంగతి? అప్పుడు అతని చాత ఆపనులన్నీ నేను మనఃస్ఫూర్తిగా చేయించుకోలేదండీ! అందువల్ల వచ్చిన ఫలితం నాకెలా చెందుతుంది ?"